

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

20 నవంబర్ 2025 పేజీలు : 08


# రైతు సంక్షేమమే.. సీఎం ప్రధాన లక్ష్యం





- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా.. ఆగని సంక్షేమం
- అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కింద రైతులకు రెండో విడత 7 వేలు జమ
- అన్నదాతలను వృద్ధిలోకి తీసుకురావాలన్నదే సీఎం తపన
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన లక్షమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నా రు. బుధవారం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల జమ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో నిర్వహించిన జిల్లా సమావేశంలో మంత్రి ఆనం రామనారాయ ణరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి జేసి ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో పావని, వ్యవసా య శాఖ జేడీ సత్యవాణి, రైతులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, వై ఎస్ ఆర్ కడప జిల్లా, పెండ్లిమర్రి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ నిధులను రైతుల ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్ర మాలను ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ సంక్షే మం, అభివృద్ధి పథకాలను సీఎం చంద్రబాబు నాయు డు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. జిల్లాలో 1.96 లక్షల మందికి 130.20 కోట్ల నిధులు అందించారని వెల్లడించారు. ఈ కష్ట కాలంలో ఒక్కొక్క రైతుకు 7 వేలు -మిగతా 2లో



## ఘనంగా జాప్ 33వ
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- విశ్వభారతి అంధుల పాఠశాలలో సంబరాలు
- విద్యార్థులచే కేక్ కట్ చేయించిన జర్నలిస్టులు..
- జర్నలిస్టులకు జాప్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్న నేతలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నెల్లూరులో ఘనంగా జరిగాయి. నగరంలోని దర్గామిట్టలో ఉన్న విశ్వభారతి అందులో పాఠశాలలో విద్యార్థుల చేత కేక్ కట్ చేపించి సంబరాలు చేసుకున్నారు జాప్ అసో సియేషన్ నేతలు.. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. జాప్ రాష్ట్ర అధ్యక్షులు రవితేజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ద్రోణాదుల నరేష్ కుమార్, చరిత్ర కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కారణి మురళీకృష్ణ తదితరులు విద్యార్థులతో కలిసి ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. 33 సంవత్సరాల క్రితం జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌ను వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై జాప్ ఎల్లప్పుడు పోరాటాలు చేస్తుందన్నారు. -మిగతా 2లో

- ఓ వైపు వ్యవసాయం.. మరో వైపు పారిశ్రామిక అభివృద్ధితో ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్
- విశాఖ సిఐఐ సదస్సుతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
- అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో రైతన్నలకు దాదాపు రూ.11 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నాం
- గత ఐదేళ్లలో అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారు
- అన్నంపెట్టె రైతుకు అండగా ఉండాలన్న ఉద్దేశంతోనే వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో 48 వేల 340 కోట్లు కేటాయింపు
- వరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే..



కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## రైతులకు సహాయం బాధ్యతగా గుర్తించిన
# మానవతావాది చంద్రబాబు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం రెండో విడత అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ యోజన పథకాన్ని అమలు చేస్తుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాళెం గ్రామంలోని పీఎస్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ యోజన అమలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ అనుకూల విధానాల గురించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.. రైతు లు, టీడీపీ కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. -మిగతా 2లో

## మాజీ మంత్రి విమర్శలు
# అర్థరహితం

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



లోపల పేజీలో

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం



- వినతి పత్రాలు యిచ్చేందుకు బారులు తీరిన ప్రజలు
- పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలే కోవూరు నియోజకవర్గంలో ప్రధాన సమస్య
- స్థలం ఉండి ఇళ్ళు కట్టుకోవాలంటే సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్,
- ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు వీఆర్ఓ వద్ద పేర్లు నమోదు చేసుకోండి
- ఇళ్ళు, ఇళ్ల పట్టాల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడితే సహించను
- తొలి విడతగా ఈ నెల 25న 285 మంది లబ్ధిదారులకు ఇళ్ళు అందచేయబోతున్నాం
- నిరు పేదలకు ఇళ్ల కేటాయింపులో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు చేస్తాం
- టిడిపి నాయకులు వారం రోజుల పాటు పేదలకు ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు కార్యక్రమం కోసం కేటాయించాలి
- సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ప్రజా దర్బార్ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

గ్రామ స్థాయిలో నాయకులు సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆమె ప్రజా దర్బార్ నిర్వహించారు. బుచ్చి పట్టణ, మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలకు సంబంధించి ఆమెకు వినతి పత్రాలను అందించారు. పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కావాలని ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వినతి పత్రాలు రావడంతో పేదల ఇళ్ల సమస్యలపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు స్పందించారు. గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న పిఎంఎవై సర్వేలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇంటి స్థలం ఉండి ఇళ్ళు కట్టుకోవాలంటే సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు విఆర్ఓ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. బుచ్చి పట్టణ పరిధిలో తొలి విడతగా 285 మంది లబ్ధిదారులకు ఈ నెల 25 న ఇళ్ళు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు.



పక్కా ఇళ్ళు, ఇంటి స్థలాల కేటాయింపులో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎంపికలో అవకతవకలకు పాల్పడితే సహించనని ఆమె అధికారులను హెచ్చరించారు. నిరు పేదలకు ఇళ్ల కేటాయింపులో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, విఆర్ఓలు ప్రజలకు అందుబాటులో వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. కంప్యూటర్లు పని చేయడం లేదని కుంటి సాకులు చెప్పి లబ్ధిదారుల ఎంపికలో జాప్యం జరగకుండా చూడాలని సచివాలయ సిబ్బంది మరియు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు ప్రక్రియను మండల తహసీల్దారులు పర్యేక్షించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు వారం రోజుల పాటు పేదలకు ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు కార్యక్రమం కోసం కేటాయించాలన్నారు. వివిధ సమస్యలపై అందించే వినతి పత్రాలపై ఆధార్, మొబైల్ నెంబర్ వేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అర్జీదారులకు సూచించారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపీపీ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ రూరల్ మరియు అర్బన్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు మండల టిడిపి గౌరవ అధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, మండల బిజెపి, జనసేన నాయకులు టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటి కన్వీనర్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే సీఎం ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం శుభపరిణామంగా ఆయన చెప్పారు. రైతులు అంటే సీఎం చంద్రబాబు నాయుడుకి చాలా ఇష్టమని వారిని వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం పని చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని సీఎం ముందుకు నడిపిస్తున్నారని చెప్పారు. ప్రతి ఎకరాకు నీరు అందిస్తానని సీఎం చెప్పారని, అదే మన స్లోగన్ కావాలన్నారు. సీఎం చంద్రబాబు మాట ఇచ్చినట్లుగా ప్రతి ఎకరాకు తప్పకుండా నీటిని అందించే బాధ్యతను తీసుకుంటారని స్పష్టం చేశారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 46.22 లక్షల



మంది రైతులకు రూ.3,077 కోట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ చేశారని అన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు అన్ని విధాల అండగా ఉంటూ, ఎన్నికల హామీ మేరకు రెండో విడత కూడా అన్నదాత సుఖీభవ నిధులను సీఎం జమ చేశారని చెప్పారు. రైతుసంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకి మనమంతా తోడుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంత రైతుల కోసం సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను మొదలు పెట్టేందుకు, ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి కృషి చేస్తానని మంత్రి ఆనం చెప్పారు. ఈ రెండు ప్రధాన సమస్యలపై సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, సీఎం దృష్టికి తీసుకెళ్లి వీటి సాధనకు కృషి చేస్తామన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తయితే మర్రిపాడు వరకు సోమశిల జలాలతో ఆ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని, ఈ కాలువ ద్వారా 90 వేల మంది జనాభాకు తాగునీరు, 65 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి ఆనం చెప్పారు. తొలుత అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ మెగా చెక్కును ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు.

## ఘనంగా జాప్ 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని, ప్రతి నియోజకవర్గంలోనూ ఈ కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించినట్లు వెల్లడించారు. అంధుల పాఠశాలలో పిల్లలతో కలిసి సంబరాలు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలో అక్రిడేషన్లు రాబోతున్నాయని, అక్రిడేషన్ల కమిటీలో జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరఫున సభ్యులు ఉంటారని, ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్లు వచ్చేలా చూస్తామని తెలిపారు. అలానే ప్రతి జర్నలిస్టుకు సొంతింటి కల నెరవేరేలా ప్రభుత్వంతో చర్చించి ఇళ్ల స్థలాలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ఇప్పటికే అందుకు సంబంధించి అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, సమాచార శాఖ మంత్రి, కమిషనర్‌తో అనేకమార్లు చర్చించామని చెప్పారు. ఇటీవలకాలంలో సమాచార శాఖ కమిషనర్‌ని కలిసి జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడామన్నారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని, అత్యంత త్వరలో నెల్లూరు జిల్లాలోనూ రాష్ట్ర మహాసభలను నిర్వహించబోతున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు మధు, వెంకయ్య, నరసింహులు, సనావుల్లా, నజీర్, సాగర్ పాల్గొన్నారు.

## రైతులకు సహాయం బాధ్యతగా గుర్తించిన మానవతావాది చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్టం అభివృద్ధి దిశగా పురోగమిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో జలాశయాలు నిండి రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. యువనేత ఐటి, విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో విశాఖపట్నంలో నిర్వహించిన సిఐఐ సమ్మిట్ ద్వారా ఊహించిన దానికన్నా ఎక్కువగా దాదాపు 13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా రాష్టంలో 16 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. గత ఐదేళ్లలో అస్తవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు చేసిన హామీల అమలులో భాగంగా 2వ విడత అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కోవూరు నియోజకవర్గంలో 16 వేల 938 మంది రైతన్నలకు దాదాపు 11 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. గత రబీ సీజన్‌లో అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించి 24 గంటలలో హమాలీ చార్జీలతో రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు పథకం అమలు సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం కనిపిస్తుంది. దేశానికి అన్నంపెట్టె రైతుకు అండగా ఉండాలన్న ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో 48 వేల 340 కోట్లు కేటాయించారన్నారు. రైతులకు సహాయం భారం కాదు.. బాధ్యతగా గుర్తించిన మహోన్నత మానవతావాదిగా ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అభివర్ణించారు. వ్యవసాయాన్ని లాభదాయకం చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే అన్నదాత సుఖీభవ ప్రధాన లక్ష్యమన్నారు. సన్న, చిన్నకారు రైతుల కోసమే యూరియా కార్డులు ప్రవేశపెట్టి ఎకరాకు మూడు బస్తాల యూరియా అందచేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటికి రెండుసార్లు యూరియా పంపిణి చేశామని, త్వరలో 3వ విడత యూరియా పంపిణి చేయబోతున్నట్టు ఆమె వెల్లడించారు. స్థానిక నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు మరియు స్థానిక సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని సాంకేతిక కారణాలతో అన్నదాత సుఖీభవ డబ్బులు జమకాని రైతన్నలకు సహాయ పడవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, వ్యవసాయ అధికారి అనిత, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల టిడిపి అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటీ కన్వీనర్లతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ ముగింపు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యు)లో నూతన విద్యార్థుల కోసం నిర్వహించిన రెండు రోజుల 'స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్' బుధవారం ఉత్సాహభరితంగా ముగిసింది. విద్యార్థులకు విశ్వవిద్యాలయ వాతావరణం, విద్యా సదుపాయాలు, అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విశేష స్పందనను పొందింది. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పుస్తక జ్ఞానంతో పాటు నైపుణ్యాభివృద్ధి, విలువల ఆధారిత ప్రవర్తన అవసరమని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం అందిస్తున్న విద్యా వనరులు, పరిశోధనా అవకాశాలను విద్యార్థులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేస్తాయని చెప్పారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ ఆర్. ప్రభాకర్, ప్రిన్సిపల్




ఆచార్య సిహెచ్. విజయ కూడా విద్యార్థుల అభివృద్ధి, బాధ్యతాయుతమైన ప్రవర్తనపై సూచనలు చేశారు. చివరగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కెనరా బ్యాంక్ స్థాపకుడు జయంతి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** కెనరా బ్యాంకు స్థాపికుడు అమ్మేం బాల్ సుబ్బారావు పాయ్ 173, జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న కెనరా బ్యాంకు నందు ఆ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు, కెనరా బ్యాంక్ స్థాపికుడు అమ్మేంబాల్ సుబ్బారావు పాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చిత్రకళల పోటీలలో ప్రతిభ కనబరిచిన నారాయణ విద్యార్థిని




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని రామలింగాపురం నందు గల నారాయణ కాన్సెప్ట్ స్కూల్ 7వ తరగతి ఒలింపియాడ్ విద్యార్థిని హంశిత రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రకళ పోటీలో, హంశిత తన అసామాన్య ప్రతిభతో అందరినీ ఆకట్టుకుని మొదటి స్థానం సాధించింది. ఈ విజయంతోపాటు హంశిత నగదు బహుమతి కూడా పొందడం పాఠశాలకు మరింత గర్వకారణం. అదనంగా ఆమె జాతీయ స్థాయి చిత్రకళ పోటీలో పాల్గొనే అర్హత పొందింది. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి విద్యార్థి హంసితను ప్రత్యేకంగా అభినందించారు. స్కూల్ ఏజీఎం నరేంద్ర, ప్రిన్సిపాల్ వెంగలరావు స్కూల్ ఉపాధ్యాయులు స్టాఫ్ సభ్యులు హంశితకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా హంశిత ప్రతిభను వెలికితీసేందుకు ప్రోత్సాహం అందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్‌కు కూడా యాజమాన్యం అభినందనలు తెలియజేసింది. సృజనాత్మకతపై వారి నిరంతర కృషి, మార్గదర్శకత, విలువైన శిక్షణ హంశిత విజయానికి కీలక కారణమని ఏజీఎం నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు తమ పాఠశాలలో చదువుతోపాటు వివిధ రకాల క్రీడా పోటీలు చిత్రలేఖన పోటీలు అలాగే స్కిల్ డెవలప్మెంట్ యోగా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హంశిత సాధించిన ఈ విశిష్ట విజయం మా పాఠశాల కళా విభాగ ప్రతిష్టను మరింతగా పెంచిందనీ, జాతీయ స్థాయిలో కూడా ఆమె అదే ఔన్నత్యంతో రాణిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

## ఇందిరాగాంధీ మహిళా లోకానికి ఆదర్శప్రాయురాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బుధ వారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జమ్ము కాశ్మీర్ భారత్ జూడో సైకిల్ యాత్ర చేసిన కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని కుంతూరు శ్రీనివాసులు. అనం తరం వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో ఉక్కు మహిళగా కీర్తించబడ్డ ఇందిరా ప్రియదర్శినిగా, మాజీ ప్రధాని ఇందిరా గాంధీని స్మరించు కోవడం గొప్ప భాగ్యమని తెలిపారు. దేశం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా త్యాగం చేసిన త్యాగమూర్తి ఇందిరాగాంధీ అని కొనియా డారు. దేశంలో పేదరికం నిర్మూలించడానికి ఇందిరాగాంధీ గరీబ్ హటావో, బ్యాంకుల జాతీయకరణ చేసి భారత దేశ ప్రజల హృదయాల్లో శాశ్వతమైన ముద్ర వేసుకున్నారని, ఆమె త్యాగాలు గురించి వివరించారు. పరిపాలించే దేశ నాయకులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం : కే.సంజయ్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గత 16 రోజులుగా సమ్మె కాలంలో వారి జీతాలు చెల్లించాలని చేపట్టిన దీక్షకు సంఘీభావం ప్రకటించినట్లు నెల్లూరు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే.సంజయ్ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ఎదుట తలపెట్టిన ఈ దీక్షకు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్న విధంగా 60 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియ, వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని న్యాయమైన డిమాండ్ లకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంజయ్ తెలియజేశారు. అదే విధంగా సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుధీర్ మాట్లాడుతూ.. గౌరవ మంత్రి సమ్మె కాలంలో జీతం ఇస్తామని హామీ ఇచ్చి నేడు పట్టించుకోకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమ్మె కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న సిపిఎం నగర నాయకులు కత్తి శ్రీనివాసులకు మున్సిపల్ కార్మికుల నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** చదువులోనే కాకుండా క్రీడారంగంలో కూడా అదాని విద్యా మందిర్ విద్యార్థి శభాష్ అనిపించారు. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఆదాని విద్యా మందిర్‌కు చెందిన విద్యార్థి వి.ఆనంద్ ఎంపిక కావడం జరిగింది. బుధవారం ప్రిన్సిపాల్ జే శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 15 18వ తేదీల్లో గుంటూరు జిల్లా కేంద్రంగా వినుకొండలో జరిగిన ఎస్‌జిఎఫ్ స్కూల్ అండర్ 19 కబడ్డీ పోటీలలో గెలిచిన జట్టు నుండి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎంపిక రావడంతో పోర్టు సీఈవో జగదీష్ పటేల్ అభినందించారు.

# సంక్షేమ పథకాల అమలులో ఏపీ మొదటి స్థానం : ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

**కలువాయి, మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తోందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. కలువాయి మండలంలోని తోపుగుంట నందు ఉమామహేశ్వరీ కల్యాణ మండపం లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత అమలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో విడత కింద కేంద్రం రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు మొత్తం రూ.7వేల రూపాయలు రైతులకు అందిస్తున్నట్టు తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో నియోజకవర్గంలో 30వేల 990 మంది రైతులకు రూ.20 కోట్లు 60 లక్షల 27 వేలు ఈరోజే రైతుల ఖాతాల్లో జమయ్యాయని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర నిధులతో కలిపి మూడు వాయిదాల్లో రైతులకు ఇచ్చింది రూ.13,500 మాత్రమే కాగా, కూటమి ప్రభుత్వం కేవలం రెండు విడతల్లోనే రూ.14 వేలు అందించిందని తెలిపారు. మూడో విడతలో మరో రూ.6 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. 'రైతు శ్రేయస్సు కోసం మేము పనిచేస్తుంటే.. వైసీపీ నేతలు మాత్రం కడుపుమంటతో ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. వెంకటగిరి నియోజకవర్గంలో మా పాలనలో గతకాలంతో పోలిస్తే మూడింతలు అదనంగా రైతులకు అందించనున్నట్టు తెలిపారు. ఇక పింఛన్ల విషయానికి వస్తే వృద్ధులు, వితంతువులకు ఏపీ ప్రభుత్వం నెలకు రూ.4వేల పింఛన్ అందిస్తూ జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలుస్తోందని తెలిపారు. వైసీపీ పాలనలో ఒక్క బిడ్డకే పరిమితమైన 'తల్లికి వందనం' పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎంతమంది బిడ్డలుంటే అందరికీ చెల్లేలా మార్చిందని చెప్పారు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం ద్వారా కుటుంబాలపై భారాన్ని గణనీయంగా తగ్గించామని చెప్పారు. రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కూటమి ప్రదేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని తెలిపారు. 'ప్రజలకు మంచి జరుగుతుంటే.. వైసీపీ నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కలువాయి మండల పార్టీ అధ్యక్షులు రఘూరామి రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్వేర్లు నాయుడు, బుజ్జీరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ వైట్ చైర్మన్ మార్కెట్ వైట్ చైర్మన్ గడ్డం కిషోర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు జగదల్ నాయుడు. సైదాపురం మండల అధ్యక్షులు, అన్ని మండలాల పీఏసీఎస్ అధ్యక్షులు, అన్ని మండల కూటమి నాయకులు, కలువాయి మండల పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షే

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు పచ్చ జెండా ఊపడం పేద విద్యార్థులకు వైద్య విద్య అందరి ద్రాక్ష గానే చేయడం లాంటిదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు పేర్కొన్నారు. బుధవారం వింజమూరు బంగ్లా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణ చేపట్టే కార్యక్రమానికి ఒడిగట్టిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర మొత్తం ప్రజలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ప్రస్తుత ప్రభుత్వ పాలనను తీసుకునే నిర్ణయాలను గట్టిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వమే బలోపేతం చేయాల్సింది. పోయి ప్రైవేటీకరణకు పూనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు రాష్ట్రంలోని 17 వైద్య కళాశాలలను కొన్నింటిని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం వల్ల వైద్య విద్య నిరుపేదలకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానానికి స్వస్తి పలికి ప్రభుత్వం నిధులు కేటాయించి ప్రభుత్వ నిర్వహణలోని వైద్య కళాశాలలు ఉండేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు రాఘవేంద్ర వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఇర్మియా, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బేబీ సురేఖ, జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రేవనూరి శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ప్రదీప్ రెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, వరికుంటపాడు మండల కన్వీనర్ తిరుపతి నాయుడు, దుత్తలూరు కన్వీనర్ వాసుదేవ రెడ్డి, గంగాధర్ రెడ్డి, మహిళా నాయకురాలు కోటా నాగమణి, నీలం సంజీవరెడ్డి, మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, భయపరెడ్డి, విజయ, కృష్ణారెడ్డి, చీమల హజరత్ రెడ్డి, రోడ్డా కొండయ్య, అన్నంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మొలక శ్రీనివాసరెడ్డి, కలిగిరి నాయకులు, పోలంపాడు తిరుపాలు ఇతర వైసిపి నాయకులు తదితరులున్నారు.

# అన్నదాతలకు ఆర్థిక చేయూతనిస్తున్న కూటమి ప్రభుత్వం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మద్దురుపాడు వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ రైతుల సంతోషమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఉద్దేశంతో బుధవారం కావలి నియోజకవర్గంలో పీఎం కిసాన్ యోజన కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ అలేఖ్య. అనంతరం అలేఖ్య మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో పీఎం కిసాన్ మోర్చా ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 7వేల రూపాయలను 21వ విడతగా మంజూరు చేశారని, కావలి నియోజకవర్గం లో మొత్తం 13,805 మంది లబ్ధిదారులను నియోజకవర్గానికి 12 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. అన్నదాతల కుటుంబాలు ఆనందం నింపాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క లక్ష్యమని తెలిపారు.

అలాగే బుధవారం కోయంబత్తూర్‌లో నరేంద్ర మోడీ పీఎం కిసాన్ కింద మంజూరైన 2000 రూపాయలను లబ్ధిదారుల ఖాతాలోకి బదిలీ చేయడం జరిగిందని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకాలు నేడు రెండో విడత నిధులు 5వేలు విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరిగిందని తెలిపారు. మొత్తం కలిపి 7వేలు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ అందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతిగా పనిచేస్తూ, రైతాంగానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన జ్యోతిలు వెలిగించే ఆలయాలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాలు మారుతున్న సమాజానికి విజ్ఞాన జ్యోతిలుగా కాంతినిస్తాయని సర్పంచ్ నల్లగొండ సుజనా పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహిళలకు ముగ్గులు, అల్లికల పోటీలను నిర్వహించారు. గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రముఖులందరినో విజ్ఞానవంతులుగా తీర్చిదిద్ది గ్రంథాలయాలేనని ఆమె తెలిపారు. మనిషి ఎదుగుదలకు మానసిక విజ్ఞానానికి పుస్తకాలే ప్రథమ మూలమని అలాంటి పుస్తకాలను విద్యార్థి దశ నుంచే చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కోమని మహానుభావులు చెప్పినట్లుగా పుస్తకాలకు విలువ ఇచ్చి అందులో ఉన్న జ్ఞానాన్ని మనం అందుకోవాల్సి ఉందన్నారు. గ్రంథాలయాలలో అనంతమైన జ్ఞానాన్ని అందించే పుస్తకాలు ఎన్నో ఉన్నాయని వాటిని నిత్యం క్రమం తప్పకుండా చదివే అలవాటు చేసుకున్నట్లయితే ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చు అన్నారు. పుస్తకమే మనకు ఒక మంచి నేస్తంగా సత్ప్రవర్తనను అలవారిచే గురువుగా మన జీవితానికి ఒక మంచి లక్ష్యాన్ని అందించే తల్లిగా ఉంటుందని ఆమె తెలిపారు. మహిళలు అనేక



విద్యను అలవర్చుకోవాలన్నా చదువు తప్పనిసరిగా ఉండాల్సి ఉందన్నారు. ఏ రంగంలోనైనా చదువుతోపాటుగా మన కళా నైపుణ్యాన్ని వెలిబుచ్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గులు, అల్లికలు పోటీలలో పాల్గొన్న బాలికలను ఆమె అభినందించారు. అనంతరం ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు వారికి బహుమతులను వారోత్సవాల ముగింపు రోజున అందజేస్తారని గ్రంథాలయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి ఉపాధ్యాయురాలు సుమలత, ప్రసన్నకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతతో పనులు పూర్తి చేయాలి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేష, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక కర్ణాల మిట్ట, జాకీర్ హుస్సేన్ నగర్, కిసాన్ నగర్, వైవీఎం, సీబీ నగర్ మున్సిపల్ పాఠశాలలను బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలల్లో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను నిర్దేశించిన సమయంలోపు నాణ్యతతో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.

## ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** దివంగత భారత ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాల సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొట్టమొదటి మహిళా ప్రధాని, ఉక్కు మహిళగా, పేదల పాలిట పెన్నిధిగా, ప్రపంచంలో ఫోక్రాన్ అణు పరీక్ష ద్వారా దేశాన్ని అగ్ర పదంలో నిలిపిన గొప్ప వ్యక్తి, బ్యాంకుల జాతీయకరణ, రాజాభరణాల రద్దు, పాకిస్తాన్‌తో యుద్ధంలో బంగ్లాదేశ్ తరఫున నిలబడి గెలిచిన ధైర్యవంతురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. అదేవిధంగా ఇందిరమ్మ అడుగుజాడల్లో నడిచి కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకు వెళ్తామని ఆయన తెలియజేశారు. అనంతరం పలు వురు జిల్లా కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. వారిలో ఫయాజ్, వేటూరి శ్రీనివాసులరెడ్డి, మోహన్‌రెడ్డి, సంజయ్ కుమార్, సుధీర్, గణేష్, ఇర్ఫాన్, మల్లికార్జునరెడ్డి, ధనుంజయ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ కార్యక్రమానికి ప్రజాభిప్రాయం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలంలో చెన్నై పాలెం గ్రామంలో బుధవారం సచివాలయం వద్ద జరిగిన బీపీసీఎల్ కంపెనీ భూసేకరణ కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జేసీ ఏసి మొగిలి వెంకటేశ్వర్లు మారిటైన్ బోర్డు డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. చెన్నై పాలెం గ్రామంలో ప్రజలు భూములు ఇవ్వడానికి నిరాకరించినట్లు విషయాన్ని తెలుసుకున్న జిల్లా అధికారులు ఈ గ్రామానికి వచ్చి రైతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీ చైర్మన్ చనిపోయిన ప్రసాద్ యాదవ్ లేకుండా ప్రశాంతంగా ప్రభుత్వం ఇచ్చిన ధరకు భూములు ఇవ్వడానికి నిరాకరిస్తున్నట్లు ప్రజలు మాజీ ఎంసీ తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పుడే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజల పక్షాన మాజీ ఏఎంసీ సన్నిబోయిన ప్రసాద్ మాట్లాడారు. అనంతరం గ్రామస్తులు తమ మనోభావాల్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కావలి తహసిల్దార్ శ్రావణ్ కుమార్, సిఐ పాపారావు, ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్, రెండో పట్టణ సిఐ గిరిబాబు, ఎస్ఐలు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు సీనియర్, జూనియర్, విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అలాగే ఉత్తమ చిత్రలేఖను పరిశీలించి సీనియర్స్ నుండి 9వ,తరగతి విద్యార్థిని సంజన, ఎంపిక కాగా జూనియర్, నుండి 7వ, తరగతి విద్యార్థిని వర్షిణిలను విజేతలాగాఎంపిక చేశారు. అనంతరం లైబ్రేరియన్ ఓ శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. విజేతలకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ పి.సుబ్బరాయుడు, లైబ్రేరియన్ కే.ప్రసన్న, సోషల్ ఉపాధ్యాయురాలు తిరుపతమ్మ, గోవర్ధని, పాల్గొన్నారు.

# రైతుల సంతోషమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

## కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ




**కావలి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం బుధవారం రైతులకు అన్నదాత సుఖీభవ రైతుల యొక్క సంతోషమే ఎన్డీఏ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో పీఎం కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 21వ విడత పిఎం కిసాన్ 2వేల రూపాయల కోయంబత్తూర్‌లో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా బుధవారం రెండో విడతలో భాగంగా 5వేలు విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం రెండు కలిపి బుధవారం అన్నదాతల ఖాతాల్లో 7వేల రూపాయలు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ అందించడం జరిగింది. రాష్ట్రములు 46,85, 838 మంది రైతుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం 21వ విడత 972 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 23, 42.92 కోట్లు జమ చేశారని వారు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతిగా పనిచేస్తూ రైతాంగాన్నికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు పోతున్నాయని తెలిపారు. రైతులకు వివిధ రకాల యంత్ర సామాగ్రిని, ఎరువులను పశువుల దానాలు రైతులకి సబ్సిడీ కింద అందించి అటు పశుపోషణకు, ఇటు రైతాంగ అధిక దిగుబడి సాధించడానికి రైతులు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతాంగం నష్టపోకుండా ఫసల్, బీమా, ఈ క్రాఫ్ ద్వారా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని తెలిపారు. రైతాంగం యొక్క అభివృద్ధి దేశ అభివృద్ధిగా భావించి రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు పోతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జిల్లా టెలికం బోర్డు సభ్యులు కుట్టు బోయిన బ్రహ్మానందం పట్టణ కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షుడు కోడూరు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మినీ బైపాస్ రోడ్డు ప్రాంతంలో కమిషనర్ పర్యటన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఒ నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక మినీ బైపాస్ రోడ్డు అన్నమయ్య సర్కిల్ ప్రధాన మార్గంలో అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. అనంతరం అన్నమయ్య సర్కిల్ సమీపంలోని ఎన్టీఆర్ పార్కును కమిషనర్ సందర్శించారు. పార్కులో పచ్చదనం, చిన్నపిల్లల క్రీడా పరికరాలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, మొక్కల పెంపకం, స్కేటింగ్ గ్రౌండ్, వ్యాయామ పరికరాలు, వాకింగ్ ట్రాక్ తదితర వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణలో 'వరల్డ్ సీఓపీడీ డే' సందర్భంగా అవగాహన




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్లో శ్వాసకోశ వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ సీఓపీడీ డే ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ వైద్య విద్యాసంస్థల డీన్, డాక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి వచ్చారు. డాక్టర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. శ్వాససంబంధిత సీఓపీడీ వ్యాధి పొగాకు వాడకం, కాలుష్యం వలన వచ్చే అవకాశం ఉంటుందని, పొగత్రాగే వారి కంటే వారు వదిలిన పొగను పీల్చే వారిపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, అలాగే కాలుష్య వాతావరణంలో పనిచేసేవారు మాస్క్ పెట్టుకోవడం లేదా తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చునని తెలిపారు. ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఆకట్టుకునే విధంగా నాటక రూపంలో ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.హరీష్ మాట్లాడుతూ.. వరల్డ్ సీఓపీడీ సందర్భంగా శ్వాసకోశ వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్యాకేజిని ప్రారంభించడం జరిగిందని, ఆయాసం ఎక్కువగా ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని, అవగాహనతో ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ద్వారా దీని బారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా పరీక్షలు, చికిత్సలు అందించడం జరుగుతుందని బుధవారం నుంచి 3నెలల పాటు ఫిబ్రవరి 19, 2026 వరకు ఈ ప్యాకేజి అందుబాటులో ఉంటుందని, అవుట్ పేషంట్లుగా వచ్చిన వారికి డాక్టర్ కన్సల్టేషన్, రక్తపరీక్షలు (సీబీపీ), చెస్ట్ ఎక్స్–రే ఉచితంగా నిర్వహిస్తామని, ఇన్ పేషంట్లుగా చేరిన వారికి అవసరమైన ఊపిరితిత్తుల పరీక్ష, గుండె పరీక్షలు (ఈసీజీ, ఎకో), మూత్రపిండాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని అని చెప్పారు. అనంతరం నారాయణ హాస్పిటల్ శ్వాసకోశ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ కె.ప్రసన్న పూర్ణ మాట్లాడుతూ.. సీఓపీడీ వ్యాధి ప్రారంభంలో ఆయాసం మాత్రమే ఉంటుందని, వ్యాధిని నియంత్రించకపోతే క్రమేపి శరీరం మొత్తం వ్యాపించి బరువు తగ్గిపోవడం, డిప్రెషన్ రావడం, అరుగుదల లేకపోవడం, వయస్సుకు తగ్గ పని చేయలేకపోవడం వంటి సమస్యలు వస్తాయని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం అవుతుందన్నారు. దీనిపై అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్వాసకోశ విభాగంలోని వైద్యులు డాక్టర్లు కె.కళ్యాణి, పి.జ్యోతి, రాజేష్ రెడ్డి, హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్ రెడ్డి, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధ సంఘాలు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి : మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా నియామకమైన కమిటీలు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మండల టీడీపీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మండల మైనార్టీ, బీసీ సెల్ కమిటీల కార్యవర్గాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రకటించారు. మండల పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. మండల మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ కరిముల్లా నియామకైనట్లు ప్రకటించారు. మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా పల్లికొండ శీనయ్య నియమించినట్లు పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులుగా, మస్తానయ్య, భాషా, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా భాషా, ఖలీల్, నవీద్, షబ్బీర్, కార్యదర్శులుగా ఇస్మాయిల్, అఖీమ్, భాషా, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా వాంకిలశీనయ్య నియామకం అయినారు. ఉపాధ్యక్షులుగా వీరేశం, మణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా శ్రీనివాసులు, హరికృష్ణ, మస్తానయ్య, కార్యదర్శులుగా ప్రభాకర్, వెంకటరమణయ్య, నాగరాజులను నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు కమిటీలు కార్యవర్గానికి మండల పార్టీ తరపున ఆత్మీయ సన్మానం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు దండు శ్రీనివాసులు, వావిల జనార్ధన్, నాగార్జున, రాగాల శివకృష్ణ, కొండారెడ్డి, నావూరి పెంచలయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో సహకార సంఘాలు నిర్వహణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజల భాగస్వామ్యంతో సహకార సంఘాల నిర్వహణ జరుగుతుందని డివిజనల్ కో–ఆపరేటివ్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం కృష్ణపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ప్రాంగణం నందు (అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025) 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు జరిగినాయి. సొసైటీ అధ్యక్షుడు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించినారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు పల్లం రెడ్డి మాట్లాడారు. సొసైటీలో సమస్యలు చాలా ఉన్నాయని వాటిని అధికారులు పరిష్కారం చేయాలని పేర్కొన్నారు. సొసైటీలో ఆస్తులు తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్న సందర్భంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చెల్లు రసీదు కోసం రైతులు 3000 రూపాయలు చెల్లిస్తున్నారని ఈ డబ్బులు ఎందుకు ఇవ్వాలని సొసైటీ అధ్యక్షుడు ప్రశ్నించారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకుపోతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ కోపరేటివ్ ఆఫీసర్ వి.రవికుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఆఫీస్ సూపరింటెండెంట్ మల్లికార్జున, సీఈవో వెంకటాద్రి, డైరెక్టర్లు మధుసూదన్ రావు, నారాయణ, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి 'జనవాణి'



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం (గోమతి నగర్)లో నిర్వహిస్తున్న 'జనవాణి' కార్యక్రమం విజయవంతంగా, నిరంతరంగా కొనసాగుతోంది. బుధవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో అర్జీదారులు పాల్గొని తమ సమస్యలను విన్నవించుకున్నారు.

**జనవాణి భరోసా :** ఈ సందర్భంగా అర్జీదారులు సమర్పించిన వినతి పత్రాలను స్వీకరించిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, ప్రతి సమస్యను పరిశీలించి వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు ఈ 'జనవాణి' కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ప్రజలకు విజ్ఞప్తి :** సమస్యలు, ఫిర్యాదులు ఉన్న ప్రజలు ప్రతి బుధవారం మరియు శనివారం నెల్లూరు జనసేన కార్యాలయాన్ని సందర్శించి తమ అర్జీలను అందజేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యేటూరి రవికుమార్, హర్ష, ఆఫీసు ఇన్‌ఛార్జ్ జమీర్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఉపగ్రంథపాలకురాలు ఎస్.సునీత అధ్యక్షత వహించిన ఈ సభలో రిటైర్డ్ గ్రంథపాలకురాలు అమంచెర్ల రేవతి ప్రధానోపన్యాసం చేస్తూ నేటి సమాజంలో మహిళా మణులు అన్ని రంగాలలోనూ పురోగమిస్తున్నారన్నారం ఒకప్పుడు ప్రథమ మహిళా ప్రథమ మహిళా పైలట్, ప్రథమ మహిళా రైలు డ్రైవర్ అని ప్రత్యేకంగా చెప్పేవారని నేడు వందలాదిగా వేలాదిగా మహిళా మణులు అన్ని రంగాలలోనూ ముందున్నారన్నారు. జాతీయ గ్రంథాలయవారోత్సవాల ముగింపు రోజు ది. 20.11.2025 గురువారం రోజు వివిధ విజ్ఞానదాయక పోటీలలో విజేత లయినవారికి అహుతుల చేతులమీదుగా బహుమతి ప్రధానం చేయబడుతుందని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే.కుమార్ రాజా తెలిపారు.

# ఆత్మకూరును అన్నిరంగాల్లో నిలపడమే ప్రధాన లక్ష్యం : మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడమే ప్రధానలక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆత్మకూరులో పర్యటించారు. తొలుత 6కోట్ల రూపాయలతో జరుగుతున్న బైపాస్‌రోడ్డు పనులను పరిశీలించి అధికారులతో చర్చించారు. అనంతరం నిర్మాణం నిలిచిఉన్న స్పోర్ట్స్‌స్టేడియంను ఆయన పరిశీలించారు. ఆత్మకూరులో వాటర్‌ప్లాంటును కూడా పరిశీలించారు. తదుపరి మున్సిపల్ కార్యాలయంలో ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలనుండి ఆయన అర్జీలను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బైపాస్‌రోడ్డును నాలుగులైన్లుగా విస్తరించేలా, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్‌తో పనులు జరుగుతున్నాయని, ఇప్పటికే 6కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించామని, మరో 2కోట్ల రూపాయలు కూడా అవసరమవుతాయని, వాటిని కూడా మంజూరు చేయిస్తామని, గడువులోగా ఈరోడ్డు విస్తరణ, ఆధునీకరణ పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. స్టేడియంనిర్మాణపనులు నిలిచిపోయిఉండగా 1.8కోట్ల రూపాయలు మంజూరు చేయించానని, గతంలో 10ఎకరాల స్థలం స్టేడియంకు కేటాయించగా ఇంకా అవసరంమేరకు మరో 10ఎకరాలను కూడా కేటాయించాలని రెవిన్యూ అధికారులను కోరామని ఆయన పేర్కొన్నారు. వాటర్‌ప్లాంటు గతంలో ఏర్పాటు చేయించగా పెరిగిన జనాభా ప్రకారం అందరికీ సమృద్ధిగా తాగునీరందించేందుకు అదనంగా నిధులు మంజూరు చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌ల నిర్ణయం మేరకు జావిజ్ఞప్తుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో ప్రతి మండలంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవతి, ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, ప్రకృతివ్యవసాయం డిపిఎం రాజ్‌కుమార్, ఏడిపిఎం మునిరత్నం, స్థానిక తహశిల్దారు పి.పద్మజా కుమారి, ఎంపిడివో రఫీఖాన్, ఏడిఏలు, వ్యవసాయాధికారులు, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు



కేశవచౌదరి, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుదేశంకు చెందిన పలువురు కార్పోరేషన్‌డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్లు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తోడేటి వెంకటయ్య, సర్ధార్, మెటుకూరు కృష్ణారెడ్డి, యర్రమల్ల చిన్నారెడ్డి, అబ్బూరు రమేష్‌నాయుడు, దేవరాల గంగాధర్‌యాదవ్, సూరా భాస్కర్‌రెడ్డి, శివకోటారెడ్డి, మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పరిటాల సత్యనారాయణ, కొప్పోలు చిన్నపురెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, గంగపట్నం చంద్రశేఖరయ్య, హయత్‌బాషా, గోరీ షబ్బీర్, అన్నలూరు శ్రీనివాసులునాయుడు, వేళ్ళ సుమతి, మునగపాటి సునీత, పొన్నూరు హజరత్తయ్య, తలచీరు బాబునాయుడు, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, శాఖమూరు నారాయణ, చీర్ల వెంకటేశ్వర్లు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, తోట సుబ్బారావు, కొల్లి నరసయ్య నాయుడు, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, సుదర్శన్‌రెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, ఖాజావలి, కొండ్రెడ్డి రమణారెడ్డి, బీజేపీ నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, నున్నా సంతోష్‌కుమార్, నియోజకవర్గంలోని అన్ని మండలాలనుండి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన 'పద్మనాభరావు'

- ఆయన శిష్యరికంలో పరిణితి చెందామన్న పూర్వ విద్యార్థులు
- అంత్యక్రియల సందర్భంగా పలువురు నేతలు ప్రముఖులు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవడంతో ఆయన శిష్యరికంలో తాము ఎంతో పరిణీతి చెందినట్లు బుధవారం కోడూరు మండల పరిషత్ పాఠశాల విశ్రాంత ప్రధానోఉపాధ్యాయులు పమిడిపాటి పద్మనాభరావు అంత్యక్రియలు సందర్భంగా పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసి ఆయన విద్యా బోధనలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల చదువులో కొంత కఠినంగా ఉన్నప్పటికీ ప్రేమ పూర్వకంగా చుచేవారని పేర్కొన్నారు. ఆయన ఎక్కడ పని చేసినప్పటికీ అందరి అభిమానం పొందడం ఆయన నిజాయితీకి దర్పణమన్నారు. పరామర్శించిన ప్రముఖులలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి రాణమ్మ దంపతులు మాజీ జాఫర్ సాహిబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ దువ్వూరు సురేంద్రనాథ్ రెడ్డి గాయ్ కన్స్ట్రక్షన్ మేనేజర్ హైదరాబాద్ ఎస్వి ఆంజనేయులు, పులివెందుల ఐటిఐ ప్రిన్సిపాల్ వై రాధాకృష్ణ, సామాజిక సమరసతావేదిక రాష్ట్ర నేత కోడూరు సత్యం, షైన్ హాస్పిటల్ వైద్యులు వి.కమల్ కుమార్ దంపతులు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ వి.కిరణ్ కుమార్ దంపతులు, బిఎస్ఎన్ఎల్ జేఈ వి.మదన్మోహన్, వి.రమేష్ రెడ్డి, పూర్వ విద్యార్థులు కే.శ్రీనివాసులు, తోటకూర బాబయ్య, కాపులూరు రామ చంద్రారెడ్డి, గులాం భాష రవి, హమీద్ నజీర్ భాష, కొంజేటి గోపాల్ మణి, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంతపేట కృష్ణ మందిరంలో చోరీ.. ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కామాటి వీధిలోని కృష్ణ మందిరంలో బుధవారం చోరీ జరిగింది. కృష్ణ మందిరంలో ఉన్న కృష్ణుడి విగ్రహాన్ని దొంగలు ఆపహరించారు. దేవస్థాన ప్రతినిధులు, స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంతపేట సీఐ వైవి సోమయ్య సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సీసీ ఫుటేజ్ ను పూర్తిస్థాయిలో పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ డీఎస్పీ గిరిధర్ రావు, నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ, వారి సిబ్బంది సాంకేతికత ఆధారంగా ముద్దాయిలను గంటల వ్యవధిలో ఆచూకీ కనుగొని వారిని అరెస్ట్ చేసినట్లు సీఐ విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. ముద్దాయిలు దీపాల వెంకయ్య (30) నార్త్ రాజుపాలెం, షేక్ షఫీ (41) హరినాధపురం లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి చోరీ కాబడిన పంచలోహ కృష్ణుని ఉత్సవ విగ్రహం, ఇత్తడిగంట స్వాధీనం చేసుకున్నట్లు వీటి విలువ సుమారు లక్ష రూపాయలు చేస్తాయని, చోరీకి పాల్పడిన ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ వివరించారు. అదేవిధంగా తమ పరిధిలోని ప్రార్థన మందిరాలలో అనగా దేవాలయాల్లో, మసీదుల్లో, చర్చిల్లో వాటి నిర్వహకులు సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా సంతపేట సీఐ



వైవి సోమయ్య సూచించారు. చోరీలు, ఇతర ఏమైనా సంఘటన జరిగినప్పుడు వాటి ఆధారంగా వెంటనే కనుగొనే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. గంటల వ్యవధిలో చోరీ కేసును ముద్దాయిలను అదుపులోకి తీసుకొని స్వాధీనం చేసుకున్న సంతపేట ఇన్స్పెక్టర్ వైవి సోమయ్య, వారి సిబ్బందిని నెల్లూరు టౌన్ ఇన్‌చార్జ్ డీఎస్పీ గిరిధర్ రావు, నెల్లూరు రూరల్ డీఎస్పీ ఈ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించార. గంటల వ్యవధిలో చోరీ గురైన విగ్రహాన్ని తమకు అప్పగించిన కృష్ణ మందిరం నిర్వాహకులు, 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ సిఐ సోమయ్యను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు శాఖా గ్రంథాలయం నందు నిర్వహిస్తున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్కే ఫయాజుద్దీన్ సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి గీతాలు, జానపద గేయాలు, వక్తృత్వపు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను నిర్వహించుటలో ఆంగ్ల ఉపాధ్యాయులు పార్లపల్లి సుధాకర్ రావు, పీఈటీ సృజన పర్యవేక్షించి విజేతల్ని ఎంపిక చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. పుస్తక పఠనం ద్వారా అనేక అంశాలపై అవగాహన కలుగుతుందని విద్యార్థులు గ్రంథాలయంలో సభ్యత్వాన్ని స్వీకరించి మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు ముగింపు సమావేశంలో బహుమతి ప్రధానం జరుగుతుందని ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ ఓ. శ్రీనివాసరాజు తెలియజేశారు.

# పొట్టే పాలెంలోని అంగన్వాడి కేంద్రాలు సందర్శన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టే పాలెం గ్రామం నందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హేమసుజన్ అంగన్వాడి కేంద్రలను సందర్శించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో జరిగే ప్రీస్కూల్ కార్యక్రమాలను, రిజిస్టర్లు పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పిల్లల బరువులను ఎత్తులను పోషణ ట్రాకర్ యాప్ నందు పరిశీలించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన గర్భవతులు రిజిస్ట్రేషన్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు అర్బన్, రూరల్ సీడీపీఓ టి.అరుణ, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** పునీత్ సాగర్ అభియాన్‌లో భాగంగా బుధవారం కొత్త కోడూరు బీచ్‌లో టెన్ ఆంధ్ర నావల్ యూనిట్ ఎన్‌సీసీ క్యాడెట్‌లచే ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర వ్యర్థాల తొలగింపు కోసం బీచ్ క్లీన్‌షిప్ డ్రైవ్ నిర్వహించారు. లెఫ్ట్ నెంట్ జనరల్ గణేష్ గోడాన్ గోదాం గ్యావ్ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని వివేకానంద డిగ్రీ కాలేజ్ సీటిఓ హనుమాన్ ఆదేశాల మేరకు ఎన్‌సీసీ క్యాడెట్లు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిసెంబర్ 2021 నెలలో నిర్వహించనున్న ప్రధానమంత్రి క్లీన్షిప్ డ్రైవ్ ఇది - పునీత్ సాగర్ అభియాన్, బీచ్‌ను ప్లాస్టిక్ వ్యర్థాల నుండి క్లియర్ చేయడానికి, స్థానిక జనాభాలో ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ అభియాన్ ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం కాబట్టి, చెత్తను సేకరించడానికి ప్లాస్టిక్ గ్యాష్ బ్యాగులకు బదులుగా గన్నీ బ్యాగులను ఉపయోగిస్తారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను కలిసిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలలు తదితర అంశాలపై బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందనను డిప్యూటీ మేయర్, పలువురు కార్పొరేటర్లు కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న ఇబ్బందులు, బీపీఎస్ అమలు, కుక్కల బెడద తదిర సమస్యలలను కార్పొరేటర్లు చర్చించారు. ముఖ్యంగా నగర అభివృద్ధి ధ్యేయంగా మంత్రి నారాయణ సాధిస్తున్న ప్రత్యేక నిధులు, చేపడుతున్న కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, పి రామకృష్ణ, సఫియా ముజీర్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాకు భగీదారి అవార్డుకు ఆనందం : మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 60వేల కోట్ల విలువచేసే కండలేరు డ్యామ్ నిర్లక్ష్యానికి గురైందని బీజేపీ నేత మిడతల రమేష్ తెలుగుగంగ ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావుకు వినతి పత్రం ఇచ్చారు. అధికారుల నిర్లక్ష్యానికి బీజేపీ నేతలు మౌనం పాటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ.. డ్యామ్ రివీట్మెంట్‌లో చెట్టులు పెరిగాయి. మట్టికట్ట బయట భాగంలో పిచ్చిచెట్లు అడవిని తలపిస్తున్నాయి. డ్యామ్ సేఫ్టీ సెల్ మట్టికట్ట ను వెడల్పు చేసి పటిష్టం చేయమని ఆదేశిస్తే అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారు. ఆరు -ఏడు కిలోమీటర్ల మధ్య గ్రౌటింగ్ చేయనందున సిపేజీ కొనసాగుతోంది. కండలేరు గేట్లు నిర్వహణ నియంత్రణలో లేదు. ఈ పెండింగ్ పనుల వలన డ్యాం బలహీన పడుతుంది. వర్షపు నీరు ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుకు అధికారుల కృషి వలన కేంద్ర ప్రభుత్వం భగీధారి అవార్డు నెల్లూరు జిల్లాకు రావడం పట్ల ఆనందంగా ఉంది. అధికారుల నిర్లక్ష్యం మూలంగా కండలేరు డ్యామ్ బలహీనపడడం బాధ కలిగిస్తుందని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, అల్లూరు నాగేంద్ర సింగ్, చిట్టిబాబు శ్రీనివాసులు, చింతగింజలు సుబ్రమణ్యం, పూల ప్రశాంత్, మాల్యాద్రి, ఆదినారాయణ, సృజన, రాములు, నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా జయంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిపించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ ప్రపంచంలోనే రెండవ మహిళా ప్రధానిగా పేరుపొందారని తెలిపారు జవహర్లాల్ కుమార్తెగా చిన్నతనం నుండి రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ ఉక్కు మహిళగా పేరు పొందారని ఆయన తెలిపారు. భారతదేశంలోని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నార.ు భూమిలేని నిరుపేదలకు భూమిని పంచిన ఘనత ఇందిరమ్మకే దక్కుతుందన్నారు. బ్యాంకులను జాతీయం చేసి ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గృహ నిర్మాణం చేశారన్నారు. ఎంతో ధైర్య సాహసాలతో అనేక సంస్కరణను ప్రవేశపెట్టి ప్రజాదరణ చొరవన్న ఏకైక వ్యక్తిగా ఇందిరాగాంధీ గెలిచారన్నారు. గరీబ్ హఠావో దేశ్‌కు బచావో అనే నినాదంతో పాలను సాగించిందని తెలిపారు. 1971లో భారతరత్న అవార్డులు పొందిన తొలి మహిళ ప్రధానిగా చరిత్రలో నిలిచిందన్నారు. దేశ సేవ కోసం ప్రాణాలర్పించిన మహా మాతృ మూర్తి ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల య అధికారి జ్యోతి కొండయ్య, సర్పంచ్ ఎం.సుజనా, ఉపాధ్యాయులు సుమలత, ప్రసన్నకుమారి, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

## రేషన్ సరుకులు విధిగా ఇవ్వాలి : నర్సారెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రేషన్ దుకాణదారులు అర్హులైన ప్రతి లబ్దిదారునికి సకాలంలో రేషన్ సరుకులు అందించాలని వింజమూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నరసారెడ్డి కోరారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ అధికారుల సమక్షంలో మండలంలోని రేషన్ షాపుల డీలర్లతో తెలుగుదేశం పార్టీ నేతలు ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి మాట్లాడుతూ.. 60 ఏళ్ళ దాటిన వృద్ధులకు ఇంటింటికీ రేషన్ సరుకులు అందడం లేదని డీలర్లను నిలదీశారు. ఇష్టమైతే పనిచేయండి, లేకుంటే గౌరవ ప్రదంగా తప్పుకోండి అని కోరారు. అదేవిధంగా రేషన్ బియ్యమును లబ్దిదారుల నుండి కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజలకు క్షేత్ర స్థాయిలో సేవలు అందించేందుకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అలాంటిది రేషన్ లబ్దిదారులకు సకాలంలో సరుకులు పంపిణీ చేయక పోవడం, వాటిని అమ్ముకుంటూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే మాత్రం సహించేది లేదన్నారు. ఈ ముఖాముఖి సమావేశంలో సర్పంచ్ నల్లగొండ్ల సుజన, డిప్యూటీ తహసీల్దార్ ఓబయ్య, సివిల్ సప్లైస్ డీటీ శ్రీనివాసులు, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు అల్లాబక్షు, టీడీపీ మండల కో క్లస్టర్ ప్రతినిధులు చేబ్రోలు వసంతరావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, సీనియర్ టీడీపీ నేతలు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, గని శ్రీనివాసులు నాయుడు, గురిజాల గోపి, ఎగినేని శ్రీనివాసులు, తాళ్లూరి మాధవ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం ప్రాణ దానంతో సమానం




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రక్త దానంతో మనిషి ప్రాణాలు కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సంవత్సరానికి మూడు నాలుగు సార్లు రక్తం ఇవ్వొచ్చని ప్రముఖ న్యాయవాది ఇండియన్ రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, దాసరి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా 55వ సారి నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు రాజేంద్ర రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదానం ఒక పూట ఆకలిని తీరిస్తే రక్తదానం ఒక వ్యక్తికి జీవితాన్నే ప్రసాదిస్తుందని, ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి సంవత్సరానికి మూడు నుంచి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని తెలిపారు. అందులో భాగంగానే ఈ సంవత్సరంలో నాల్గవసారి తన జన్మదినం సందర్భంగా ఈరోజు రాజేంద్ర రక్తదానం చేశారు సహజంగా వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడు డెంగ్యూ, చికెన్ గున్యా, కొన్ని రకాల వైరల్ ఫీవర్ లాంటివి సోకడం వల్ల రోగుల శరీరంలో రక్త కణాలు తగ్గడం, రక్తహీనత ఏర్పడడం వంటివి జరుగుతాయని ఇలాంటి సందర్భంలో వీరికి అత్యవసరంగా రక్త కణాలను లేదా అవసరమైతే రక్తాన్ని అందించాల్సిన అవసరం ఉందని అందువల్ల ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం వల్ల రక్త కొరతను తీర్చవచ్చని తెలిపారు. రాజేంద్రప్రసాద్ తోపాటు రెడ్‌క్రాస్ స్పాస్టిక్స్ సెంటర్ ప్రిన్సిపల్ ఉదయ్ భాస్కర్, ఫిజియోథెరపీ నిపుణులు కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ చామర్తి జనార్దన్ రాజు, ఎంసీ బ్లడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బయ్యా ప్రసాద్, ట్రెజరర్ సురేష్ జైన్, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రకు జన్మదిన శుభాకాంక్షలతోపాటు సార్లు రక్త దానం చేసినందుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## త్వరితగతిన గోకులం షెడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గోకులం షెడ్లు మంజూరైన రైతులు త్వరిత గతిన పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఉదయగిరి క్లస్టర్ ఏపీ డి.మృదుల సూచించారు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బి.శ్రీనివాసులతో కలిసి ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యాన పంటల సాగుచేసిన రైతుల పొలాల్లో ఫారం పనులు తవ్వకానికి రైతులు లను ప్రోత్సహించాలన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబం కంపోస్టు గుంతలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉదయగిరి క్లస్టర్ పరిధిలోని ఎనిమిది మండలాల్లో ఉపాధి హామీ కూలీలకు సంబంధించి 72 శాతం మాత్రమే ఈ కేవైసీ పూర్తయిందని నూరు శాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అజాంఖాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలు పటిష్టంగా పనిచేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని స్వయం సహాయక సంఘాలు పటిష్టంగా పనిచేయాలని ఏపీఎం శారా స్రవంతి పేర్కొన్నారు. ఆమె బుధవారం పట్నంలోని స్త్రీ శక్తి భవనంలో విఓలు, వీఓఏలు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేసు కొని సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించా లన్నారు. అర్హత కలిగిన ప్రతి సంఘానికి అన్ని రకాల రుణాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత, ఆర్థిక సుస్థిరత, జీవనో పాదులపై అవగాహన కల్పించారు. సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. సీసీలు, వీఓఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీఎస్‌యూ వాలంటీర్ల ప్రతిభకు వీసీ అభినందనలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌లో ప్రతిభ కనబరిచిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వాలంటీర్లను వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు అభినందించారు. క్యాంప్ అనుభవాలను తెలుసుకున్న వీసీ, ఇటువంటి జాతీయ స్థాయి శిక్షణలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వం, సేవాస్ఫూర్తి పెంపొందిస్తాయని తెలిపారు. ఈ క్యాంప్‌లో కె.స్నేహ భవాని, బి.చంద్రిక, బి.యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు. రిజిస్ట్రార్ కె.సునీత, ప్రిన్సిపల్ సిహెచ్. విజయ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయశంకర్ తదితరులు వాలంటీర్లను అభినందించారు.

## మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం, దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో ప్రతిష్ఠగావించబడిన శ్రీ మీనాక్షిసమేత శ్రీ సుందరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు బుధవారం కార్తీక మాసం సందర్భంగా శ్రీ స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరిగాయి. అనంతరం సాయంత్రం 6 గంటలకు పోలి అమావాస్య సందర్భంగా కార్తీక దీపం ఉద్యాపన పూజ అత్యంత వైభంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు, ఉభయకర్తలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పై కార్యక్రమంలో ఆలయ సహాయ కమీషనరు- కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు వేదపండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యదర్శి కుటుంబానికి కమిషనర్ ఆర్థిక భరోసా



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ వార్డు సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీల సహకారంతో కమిషనర్ వైఓ నందన్ నేతృత్వంలో షేక్ ముజాహిద్ అలీ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ ముజాహిద్ అలీకి నివాళులర్పిస్తూ అధికారులు, సిబ్బంది ఒక నిమిషం మౌనం పాటించారు. ఇందులో భాగంగా వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగించేందుకుగాను ఫిక్స్ డిపాజిట్ రూపంలో 85,500 రూపాయల మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్ టీపీఆర్ఓ వాసు బాబు, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంపీడీవో బి.శ్రీనివాసులు కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ విశ్రాంతిభవనంలో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు క్లీన్ అండ్ గ్రీన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నేను మాట్లాడుతూ వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య మెరుగుకు ప్రధానంగా కల్పించాలన్నారు. తాగునీటి పథకాలకు సంబంధించిన ట్యాంకుల్లో క్లోరినేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను గ్రామసభను నిర్వహించి తీర్మానించుకోవాలన్నారు. గ్రామపంచాయతీలో చెత్త రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు అన్ని రకాల పనులను వసూలు చేసి ఆర్థిక పరిపుష్టి పెంచుకోవాలన్నారు. గ్రామాల్లో మొక్కలు నాటి ప్రజలు వాటిని సంరక్షించుకొంటు పచ్చదనాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 33/11 కేవీ తెలుగు గంగ సబ్ స్టేషన్ 11 కేవీ సంజయ్ గాంధీ నగర్ ఫీడర్ విద్యుత్ లైన్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మత్తుల కారణంగా ఇందిరాగాంధీ నగర్, సంజయ్ గాంధీ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ తదితర ప్రాంతాలలో గురువారం ఉదయం 9నుండి సాయంత్రం 05 వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ తెలిపారు. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు.

# ఎంపీ వేమిరెడ్డితో విబేధాలు వాస్తవదూరం

## కలిసినడుస్తాం, సందేహాలకు తావులేదు : మంత్రి ఆనం వెల్లడి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి తనకు మధ్య విబేధాలున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరులో జరిగిన అన్నదాతసుఖీభవ, పిఎం కిసాన్‌నిధి విడుదల కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ప్రత్యేకంగా మాట్లాడుతూ.. వేమిరెడ్డికి తనకు విబేధాలున్నాయని, విడిపోయా మన్న ప్రచారం తన దృష్టికి వచ్చిందని, అలాంటి సందేహాలకు తావే లేదని, తమ మధ్య ఎప్పటిలా గానే సంబంధాలు కొనసాగుతున్నాయని, మున్ముందు అదేమాదిరి కొనసాగుతాయని ఆనం స్పష్టం చేశారు. ఇలాంటి అభూతకల్పనలు చేసేవారు, అవాస్తవ ప్రచారం చేసేవారు గమనించాలని ఆనం పేర్కొన్నారు. తామిరువురం కలిసి ఎప్పటిలాగానే కలిసిమెలసి సహోదరత్వంతోనే కొనసాగుతామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంటు అభివృద్ధికి కృషిచేస్తున్న ఎంపీ వేమిరెడ్డి తమ పరిధిలోని ఆత్మకూరు అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నారని, ఆయన సహకారం కూడా తాను తీసుకుంటుంటానని ఆనం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విమర్శలు అర్ధరహితం : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై మాజీ వ్యవసాయ మంత్రి చేస్తున్న అనాలోచిత విమర్శలను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఖండించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాట్లాడారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు కేంద్ర ప్రభుత్వం రూ.2వేలు అందించడం ద్వారా సర్వేపల్లి నియోజకవర్గంలో 28వేల మందికి రూ.19 కోట్ల 57,000 అందిస్తున్నామన్నారు. సంవత్సరానికి నియోజకవర్గంలో రూ.58 కోట్ల 78 లక్షలు అందిస్తున్నామని రాష్ట్రంలో 2325 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా వృద్ధుల వికలాంగుల పెన్షన్ నెలకు రూ.4వేలు చొప్పున అందిస్తూ ఏ రాష్ట్ర లేనివిధంగా దాదాపు 33వేల కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ముందువరుసలో ఉందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక మాజీ మంత్రి ఆయన పత్రిక సాక్షి అనవసర విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వీడియో దృశ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘు బాబు ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర స్థానిక నేతలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ విడుదల



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రెండో విడత విడుదల కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి లైవ్ ప్రోగ్రాం వీక్షించి రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ మన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు 20వేలు అందున్నట్లుగా మొదటి విడత 7వేలు ఇప్పుడు రెండో విడత 7వేలు రూపాయలు మొత్తముగా 14వేల రూపాయలు మిగిలిన 6వేలు రూపాయలు ఫిబ్రవరిలో విడుదల చేస్తారని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం ఈ రెండో విడత కార్యక్రమం 5299 మందికి 3,48,79,000 రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈరోజు జమవుతుందని మన ప్రభుత్వం చెప్పిన విధంగా హామీలు నెరవేరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, మార్కెటింగ్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు, నెల్లూరు రూరల్ మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, నెల్లూరు రూరల్ మండలంలో రైతులందరూ ఆత్మ పిడి శారద, డిపిడి మురళి, ఏడిఏ శ్రీదేవి మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణ విధిగా నిర్వహించాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ నందన్ వారాంతపు సమీక్ష సమావేశం లో భాగంగా పారిశుద్ధ్య సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా పారిశుద్ధ్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం, పొగాకు సంబంధించిన ఉత్పత్తులు వాడకుండా చర్యలు చేపట్టమని సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంకు చెల్లించవలసిన ట్రేడ్స్ లైసెన్సు బకాయిల వసూళ్లు వేగవంతం చేయమని సిబ్బందిని ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి అంగడిని ట్రేడ్ లైసెన్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. సచివాలయ పరిధిలోని ప్రతి రోడ్డు నందు వైర్లు, చెత్తగుట్టలు, సిల్ట్ తీసిన మట్టి, చెత్త కుప్పలు, ఎటువంటి ఉపయోగంలో లేని పరికరాలు లేకుండా రోడ్లు శుభ్రంగా ఉండునట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ అనుగుణంగా నడుచుకోని వ్యాపారస్తులకు ఫైన్ విధించవలసినదిగా సిబ్బందిని ఉద్దేశించి ఆదేశించారు. డోర్ టు డోర్ చెత్త కలెక్షన్లను విధిగా నిర్వహించాలని ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందిని ఉద్దేశించి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, టీపీఆర్ఓ వాసు బాబు, సానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయంలో ఆకాశదీప ముగింపు కార్యక్రమం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయం నందు కార్తీక మాసం సందర్భంగా బుధవారం భక్తులు విశేషంగా స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేశారు. సాయంత్రం ఆకాశదీప ముగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి అమ్మవార్ల ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో విశేష పుష్పాలంకరణ చాలా అద్భుతంగా చేశారు. శ్రీ స్వామివారి పుష్కరిణి చుట్టూ ప్రాకారోత్సం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి దీపహారతులు అయిన తరువాత భక్తులు పుష్కరిణిలో దీపాలు వదిలారు. భక్తులకు దేవస్థానం వారు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఏఎంఆర్, ఎస్ఎస్ కన్స్ట్రక్షన్స్ ఆల్తూరు గిరీష్‌రెడ్డి, లత పుష్పాలంకరణ ఉభయకర్తగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యవహరించారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధం




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రూపొం దించిన పొగాకు ఉత్పత్తుల నష్టాలను వివరించే గోడ పత్రికను నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, కార్యాలయ సిబ్బంది సమక్షంలో బుధ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ పబ్లిక్ ప్లేసెస్‌లో పొగ త్రాగడం నిషేధమని, 18 సంవత్సరాల లోపు వారికి సిగరెట్/టొబాకో ఉత్పత్తులను అమ్మడం నిషేధమని వివరించారు. స్కూళ్లు, కాలేజీల 100 మీటర్ల పరిధిలో టొబాకో అమ్మడం నిషేధం అమలులో ఉందని, టొబాకో ప్యాకెట్ల మీద హెచ్చరికలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పొగాకు ఉత్పత్తులపై ప్రకటనలు, ప్రమోషన్లు, స్పాన్సర్‌షిప్స్‌కి పూర్తి నియంత్రణ ఉంటుందని వైద్యులు వివరించారు. ఇది ప్రజల ఆరోగ్యం రక్షించడానికి తీసుకున్న కఠిన చట్టమని వివరించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ హాసిని, సిబ్బంది కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి మండల పూజల మహాదీపారాధన



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెంలో వేంచేసి ఉన్న వేద శాస్త్ర శ్రీ స్వామి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ మండల పూజలు బుధవారం ఉదయం జరిగాయి. తొలుత అయ్యప్పస్వామి వారి నిర్మాల్య దర్శనం పాలాభిషేకం, మహాగణపతి హెూమం, స్వామి వారికి ఉషః పూజ, శ్రీ వేలి ఉత్సవం, కలశపూజ, నవకాభిషేకం, ఉచ్ఛ పూజ, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం పూలంగి సేవ దర్శనం, మహాదీపారాధన, భగవతి సేవ, అత్తాళ పూజ, శ్రీవేలి ఉత్సవం, పడి కర్పూర దీపం, హరిహరాసనం అయ్యప్ప స్వామి వారి సేవలు కేరళ సాంప్రదాయంలో జరిగాయి. మండల పూజలకు అన్నదాన కార్యక్రమాలకు మధుసూదన్‌రెడ్డి, సుహాసినిమ్మ దంపతులు, కామాక్షమ్మ, పార్వతమ్మలు ఉభయకర్తలు కాగాయ్యప్ప స్వాములకుమధ్యాహ్నం బిక్ష కార్యక్రమమునకు పత్తిపాటి వెంకట రమణయ్య, లక్ష్మి దంపతులు, రాత్రి అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమానికి వేణుగోపాల్, కళ్యాణి దంపతులు, లోకేష్ వర్మ, శోభ చరిత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అధ్యక్షులు గూడల శేషగిరిరావు కార్యదర్శి కత్తులవెంకటరత్నం కోశాధికారి గడ్డం రత్నయ్య పర్యవేక్షణలో జరిగాయి. కమిటీ సభ్యులు కేజీ శంకరన్, బొగ్గుల మురళీమోహన్‌రెడ్డి, పావలా ప్రసాద్, అశోక్ చంద్ర పలువురు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.